www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 11 డిసెంబర్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

డిఇఓగా నాగేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

కలెక్టర్‌తో డిఇఓ పి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం, ముమ్మిడివరం

డిఇఓగా పడాల నాగేశ్వరరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎడి-1గా ఇప్పటి వరకూ బాధ్యతలు నిర్వర్తించారు. ఉద్యోగోన్నతిపై ఆయన డిఇఓ నియమితులయ్యారు. ఇప్పటి వరకూ డిఇఓగా పనిచేసిన షేక్ సలీంబాషా గుంటూరు బదిలీ అయ్యారు. డిఇఓ నాగేశ్వరరావు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన డిఇఓ నాగేశ్వరరావును సమగ్ర శిక్షా ఎపిసి జి.మమ్మీ, డిసిఇబి సెక్రటరీ బి.హనుమంతరావు, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బివివి. సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు తదితరులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించడానికి జిల్లా స్థాయి ఇసుక కమిటీ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్, కమిటీ ఛైర్మన్ మహేష్ కుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించి ఉచిత ఇసుక పాలసీ టెండర్ల ప్రక్రియ అంశాలు, కొత్త ఇసుక రీచ్‌లు అప్రూవల్, కొత్త ఇసుక రీచులకు టెండర్ నోటిఫికేషన్ జారీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెమీ మెకనైజ్డ్ నాలుగు రీచ్ లకు టెండర్ల ప్రక్రియ ఈ నెల 12 నుంచి నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. వీటిలో మెర్ల పాలెం, కపిలేశ్వరపురం, ఆలమూరు, జొన్నాడ రీచులు ఉన్నాయన్నారు. టెండర్ దార్ల నియమ నిబంధనలు అర్హతలు, సాంకేతిక అంశాలు, వార్షిక ఆదాయ వివరాలు లైసెన్సులు వాటిపై సమీక్షించి తగు సూచనలు చేశారు. స్టాక్ యార్డ్ లీజు అంశాలపై తాసిల్దార్లతో సర్టి ఫికేషన్ చేయించాలని సూచించారు. ఓపెనింగ్ లీజు దారుల నో అబ్జెక్షన్ ప్రపత్రాలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ కో ఆర్డినేట్స్ ఉండాలన్నారు. ఏటిగట్లపై ఇసుక లోడుతో రాకపోకల రవాణాను నిర్వహించకుండా జల వనరుల శాఖ నిఘా ఉంచాలని, ప్రయాణం తగ్గుతుందనే ఉద్దేశంతో ఏటిగట్లపై ఇసుకలోడుతో రాకపోకలు సాగిస్తారని తద్వారా ఏటిగట్లు బలహీనపడే అవకాశం ఉన్నదని అన్నారు. ప్రతిపాదిత నిర్దేశిత మార్గాలలోనే ఇసుక రవాణా జిపిఎస్ కోఆర్డినేట్లతో నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు బ్రిడ్జిలు వంతెనలు కండిషన్ ప్రకారం మాత్రమే వాహనాలు రాకపోకలు నిర్వహించాలన్నారు. ఈ నెల 12న ఈ నాలుగు రీచులకు టెండర్లు స్థానిక కలెక్టరేట్ జెసి ఛాంబర్ నందు ప్రక్రియ ప్రారంభిస్తారన్నారు. ఈనెల 17న సాయంత్రం ఐదు గంటల వరకు టెండర్లు దాఖలు చేయవచ్చునన్నారు. 18న టెండర్లు పరిశీలన అనంతరం అర్హత సాధించిన టెండర్ దారుల పేర్లతో తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనులు భూగర్భ శాఖ ఎల్.వంశీధర్ రెడ్డి, గోదావరి హెడ్ వర్క్స్ కార్య నిర్వాహక ఇంజినీర్ జి.శ్రీనివాస్, జిల్లా రవాణా అధికారి డి. శ్రీనివాసరావు, జిఎస్‌డబ్ల్యుఎస్ కో-ఆర్డినేటర్ సువిజయ్, జిల్లా గ్రామీణ తాగునీటి సరఫరా పారిశుధ్య శాఖ పర్యవేక్షక ఇంజినీర్ ఎవిఎస్.రాజన్ తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశుమరణాల రేటుపై సమీక్ష

స్థానిక కలెక్టరేట్ నందు మాతా శిశు మరణాల రేటు, ప్రసవ సమయంలో గర్భిణి మరణాలపై వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రసవ సమయంలో సుమారు 5 గర్భిణులు ఐదేళ్లలో మరణించినట్లు గుర్తించామన్నారు. ఈ మరణాలు సంభవించడానికి గల కారణాలను అన్వేషించి పూర్తి స్థాయి నివేదికను అందించాలని వైద్యులను ఆదేశించారు. భవిష్యత్తులో మరణాలు రేటు తగ్గించేదుకు వైద్యులు అన్ని విధాలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రసవ సమయంలో గర్భిణీ మరణం పెద్ద ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని సూచించారు. గర్భధారణ, ప్రసవ నిర్వహణలో సకాలంలో వైద్య సేవలు అందకపోవడం, సంక్లిష్టతలను ముందుగా గుర్తించి మెరుగైన వైద్య సేవలు ఉన్నచోటకి తరలించాలన్నారు. తీవ్ర రక్తస్రావం ప్రసవానంతరం అధిక రక్తస్రావం గర్భిణి మరణాలకు కారణాలుగా ఉన్నాయన్నారు. వీటిని అధిగమించే ప్రయత్నాలు చేయాలని సూచించారు. రక్తం గడ్డకట్టే సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. శిక్షణ పొందిన వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి వ్యాధుల పట్ల పర్యవేక్షణ ఉండాలన్నారు. యాంటీ బయోటిక్స్ శుభ్రత, సైజెల్ టెక్నిక్లు సమయానుసారం ప్రసవ ప్రణాళికను గుర్తించపోతే అధిక రక్తస్రావం జరిగి ప్రాణాంతకమవుతుందన్నారు. ప్రసవ సవాళ్లు అలస్యం మరణాలకు నిజమైన మూల కారణంగా ఉండి సమయానికి సాయం అందక పోవడంవైద్యసేవలు అవసరం అనిపించడంలో జాప్యాలు చేయడం, సమయానికి వైద్య సంస్థకు చేరడంలో ఆలస్యం, ఆసుపత్రిలో సేవలు అందడంలో ఆలస్యం, రక్తహీనత, శరీర పోషక లోపాలతో పాటుగా గుండె, మూత్రపిండాల సమస్యలు, ప్రసవ ప్రమాదాన్ని మరింత పెంచే అవకాశం ఉందన్నారు. వీటి నివారణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అర్హతగల వైద్యుల పర్యవేక్షణలో ప్రసవం,అత్యవసర రవాణా సదుపాయం సముచిత పోషకాహారం ఐరన్ ఫోలిక్ ఆమ్లాలఆసుపత్రుల%ఆ%లో రక్త నిల్వలు అత్యవసర శస్త్రచికిత్స సదుపాయం, గర్భిణీ ప్రసవ మరణాలు పూర్తిగా నివారించగలిగే అవగాహనతో సకాలంలో మెరుగైన ఆరోగ్య వనరులు ద్వారా మరణాలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ దుర్గారావు దొర, డిసిహెచ్‌ఎస్ కార్తీక్, డాక్టర్ భరత్ లక్ష్మి, డాక్టర్ సుమలత, ప్రమోవేటు ప్రసూతి వైద్యులు గిరిజ శారద, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుతో బోధనా సమయం వృథా

ఎంఎల్‌సి గోపి మూర్తి

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి గోపిమూర్తి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ఉపాధ్యాయుల బోధనా సమయాన్ని ప్రభుత్వం వృథా చేస్తోందని ఉభయగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్‌సి బుర్ర గోపి మూర్తి అన్నారు. వివిధ కార్యక్రమాలు పెడుతూ ఉపాధ్యాయులను, విద్యార్థుల ను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. బుధవారం సఖినేటిపల్లికి విచ్చేసిన ఆయన పాఠశాలలో పర్య టించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రభుత్వా లు వివిధ రకాల మొబైల్ యాప్‌లతో, పలు అప్‌డేట్లు ప్రతీ రోజు కోరడంతో ఉపాధ్యాయులు బోధించాల్సిన విలువైన సమయం వృథా అవుతోందన్నారు. ఇవే కాకుండా యోగాడే అని, మెగా పేరెంట్ టీచర్స్ డే అంటూ కార్యక్రమాల కారణందా పది రోజులకు పైగా సమయాన్ని వెచ్చించాల్సి వస్తోందన్నారు. దీంతో బోధనా సమయం వృథా అవుతోందన్నారు. సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, బోధనేతర అంశాలపై శాసన మండలిలో ఒంటరిగా పోరాటం చేస్తున్నానని అన్నారు. కార్మిక చట్టాలు మార్చి, పని గంటలు 8 నుంచి 11 గంటలకు పెంచినా ఏ రాజకీయ పార్టీ కార్మికుల పక్షాన మాట్లాడలేదని ఆయన విమర్శించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల వాయిస్‌ని ఒంటరిగా వినిపిస్తున్నానని, పోరాట స్ఫూర్తితోనే ఎంఎల్‌సిగా నాకు అవకాశం వచ్చిందన్నారు. పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఎంఎల్‌సి గోపి మూర్తి కృతజ్ఞతా పర్యటన

ఎంఎల్‌సి గోపి మూర్తి సఖినేటిపల్లి మండలంలో కృతజ్ఞతా పర్యటన చేశారు. బుధవారం సఖినేటిపల్లి గ్రామానికి విచ్చేసిన ఆయనకు యుటిఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు నల్లి విశ్వనాథ్, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. స్థానిక గ్రామ పంచాయతీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తన పర్యటన ప్రారంభించారు. మండలంలో గల 14 ఉన్నత పాఠశాలలను పర్యటించి ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు గొల్లమందల రాజబాబు, పి.సూర్యచంద్రరావు, గోపిరాజు, పి.రామసత్యనారాయణ, నాగశ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వీర స్వామి, జగదీప్, ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించాలి

మెమెరాండం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కొత్తపేట

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలని, యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. టెట్ మినహాయింపు కోసం సుప్రీం కోర్టు లో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని కోరుతూ బుధవారం కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు కొత్తపేట డివిజన్ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ పి.శ్రీకర్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బోధనేతక కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయం వ థా అవుతోం దన్నారు. ఆన్లైన్ పనులు ఇప్పటికే బహిష్కరించామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని. లేకపోతే 18న కలెక్టరేట్‌ల ఎదుట భారీ నిరసన ప్రదర్శన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతి బసు, జిల్లా సహాధ్యక్షులు జివి.రమణ, కార్యదర్శులు వై.మురళి, పి.మురుగేశ్వర రావు, వై.బాలాజి, వి.రత్నం, కె. శ్రీనివాస్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు టి.విజయకృష్ణ, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శివకుమార్, జి.రామ్‌కుమార్, ఎస్‌వివి ప్రసాద్, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోడరన్‌లో స్పోర్ట్స్ వీక్ ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని మోడరన్ హైస్కూల్లో బుధవారం స్పోర్ట్స్ వీక్ ప్రారంభమైంది. క్రీడాజ్యోతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జివి.రావు వెలిగించారు. అనంతరం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లుతో కలిసి స్పోర్ట్స్ వీక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పిఇటి శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలునిర్వహించారు. ఈ సందర్భంగా జివి.రావు మాట్లాడుతూ ప్రతి అకాడమిక్ ఇయర్ లో క్రమం తప్పకుండా స్పోర్ట్స్ వీక్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి,కోఆర్డినేటర్ వై. రాజు, హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సిపూడిలో పనులు పరిశీలిస్తున్న అధికారులు

రహదారి పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని నర్సిపూడి, చింతలూరు రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆర్అండ్‌బి డిఇ సూర్యనారాయణ, ఎఇ వెంకటరమణ బుధవారం తెలిపారు. ఈ రహదారి అభివృద్ధికి రూ.3.85 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ వారంలో ఈ రహదారి పనులు పూర్తవుతాయని అన్నారు. అనంతరం జొన్నాడ నుంచి మండపేట వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు పనులు జరుగుతాయని అన్నారు. అయితే ఇదే రహదారిలో ఉన్న గుమ్మిలేరు పరిధికి సంబంధించి సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు కావలసి ఉందని అన్నారు. దీనికోసం రూ.1.80 కోట్లు నిధుల మంజూరుకు ఎస్టిమేట్ తయారుచేసి పంపించినట్లు తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే వాటికి పనులు పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ ఛైర్మన్ రాయుడు బాబ్జి, మాజీ ఎఎంసి ఛైర్మన్ దునే స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల ప్రతుల ప్రదర్శన

అమలాపురంలో కోటి సంతకాల ప్రతుల ప్రదర్శనలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

మెడికల్ కాలేజీల ప్రైయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా కోటి సంతకాలను సేకరించారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల నుంచి సంతకాల ప్రతులను జిల్లా కేంద్రానికి తరలించారు. వివరాలు ఇవి..

అమలాపురం: జిల్లా వైసిపి ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి సేకరించిన కోటి సంతకాల పత్రాలను బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి నాయకత్వంలో ప్రదర్శించారు. అమలాపురం భట్నవిల్లీలో గల అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమా నికి అన్ని నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, నాయకులు హాజరయ్యారు. కోటి సంతకాల పత్రాలను ప్రతీకా త్మకంగా ప్రదర్శిస్తూ వైసిపి ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమే లక్ష్యమని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, రాజోలు నియోజకవర్గ కోఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు, ముమ్మిడివరం మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్, రామచంద్రాపురం కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్, పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: మెడికల్ కళాశాలలను ప్రయివేటీ కరణను అడ్డుకుని తీరుతామని మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్, వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యుడు పితాని బాలకృష్ణ స్పష్టం చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు బుధవారం కోటి సంతకాల సేకరణ లో భాగంగా నియోజకవర్గంలో 60 వేల సంతకాల సేకరించామన్నారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ కార్యాలయం నుండి అమలాపురం వరకు ర్యాలీగా వెళ్లి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గి రెడ్డికి సంతకాల సేకరించిన ప్రతులను అందజేశారు. కార్యక్రమం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



ద్రాక్షారామం-యానాం సెంటర్ నుంచి ప్రతులు తరలిస్తున్న వైసిపి నాయకులు

ముమ్మిడివరంలో సేకరించిన ప్రతులతో పొన్నాడ సతీష్‌కుమార్, పితాని బాలకృష్ణ

రామచంద్రపురం: కోటి సంతకాల సేకరణలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు సేకరించిన 60,000 సంతకాలను వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు మండలంలోని ద్రాక్షారామం- యానాం సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సహకారంతో జెండా ఊపారు. అనంతరం సంతకాలు చేసిన ప్రతులను పార్టీ కేంద్ర కార్యాలయాన్ని తరలించారు. ఈ సందర్భంగా పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలందరూ సహకారంతో కార్యకర్తలు శ్రమించి ఇప్పటివరకు 60 వేల సంతకాలు పూర్తి చేశాంన్నారు. మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామన్నారు. వీటిని ముందుగా అమలాపురం జిల్లా కార్యాలయానికి పంపేందుకు వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెట్ట శ్రీనివాసు, వాసంశెట్టి శ్యామ్, అంబటి భవాని, ఎల్లమెల్లి సతీష్ కుమారి, గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సచివాలయంలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపిడిఒ

విధుల్లో అలసత్వం వహించొద్దు

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామ సచివాలయ ఉద్యోగులు తమ విధుల్లో అలసత్వం వహించవద్దని జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఒ ఎస్.వీర్రాజు అన్నారు. నర్సిపూడి సచివాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ముందుగా సచివాలయ ఉద్యోగులను జరిగిన పనులు వాటి విధివిధానాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరువ చేస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇందులో ముఖ్యంగా ఆధార్ అప్డేట్, వాట్సప్ గవర్నెన్స్, వంటి వాటిని వివరించారు. వినియోగదారులకు నిత్యం అందుబాటులో మీరు ఉండాలని అన్నారు. వారికి సత్వర సేవలు అందజేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవిశ్రీ శబరి, వెల్ఫేర్ అసిస్టెంట్ డి.మహేష్, డిజిటల్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, ఏఎన్ఎం గంగారత్నం, వెటర్నరీ అసిస్టెంట్ భువన ప్రకాష్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ సతీష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో పలుచోట్ల బుధవారం అవగాహనా సదస్సులు నిర్వహించారు.

రామచంద్రపురం: జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం సిఎస్‌సి విద్యార్థులకు న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, బాధ్యతలు కొరకు మానవ హక్కులు ఉల్లంఘన జరిగినట్లయితే ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదువులో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని న్యాయవాదులు వివరించారు. ఈ కార్యక్రమంలో దొమ్మలపాటి సత్యనారాయణ, అనుపమ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పరి రక్షణ అందరి బాధ్యత అని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కోర్టు ప్రాంగణం లో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ఎజిపి కాశి సిద్ధార్థ కుమార్, అడ్వకేట్స్ డి.ఆంజనేయులు, దాసరి సత్యనారాయణ, ప్యానల్ లాయర్ గుత్తుల శ్రీనివాసరావు, కక్షి దారులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేస్తున్న గోపాలస్వామి

సాగునీటి కొరత లేకుండా చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

రబీలో రైతులకు సాగునీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆలమూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి అన్నారు. మండలంలోని చొప్పెల్ల లాకులు వద్ద, స్థానిక పంట కాలువకు సాగునీటిని ఇరిగేషన్ ఎఇ కృష్ణ త్రిమూర్తులతో కలిసి ఆయన బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రబీ వరి పంటకు సాగునీటినీ వినియోగించుకుంటూ సకాలంలో పంటలు పండించుకోవాలని సూచించారు. రైతులు అధైర్య పడవద్దని సాగునీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి కేత శ్రీనివాస్, ఆ శాఖ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



జూనియర్ కళాశాల ఏర్పాటు అభినందనీయం

రజతోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఆనందరావు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఉన్నత విద్య అందించేందుకు చిక్కం సత్తిరాజు మెమోరియల్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గొల్లవిల్లి చిక్కం సత్తిరాజు మెమోరియల్ (సిఎస్ఎం) జూనియర్ కళాశాల 25 వసంతాల రజతోత్సవ వేడుకలను బుధవారం ఆ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ప్రాంగణంలో గల చిక్కం సత్తిరాజు అన్నదాత సత్రం, ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు చిక్కం సత్తిరాజు నిలువెత్తు విగ్రహానికి ఎంఎల్‌ఎ ఆనందరావు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన ఆలోచనా విధానాన్ని కొనియాడారు. అనం తరం కళాశాల ఛైర్మన్ డాక్టర్ చిక్కం ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రజతోత్సవ వేడు కల్లో ఎంఎల్‌ఎ ఆనందరావు మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమన్న ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని కోరారు. మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో తక్కువ ఫీజులతో విద్యను అందించడం హర్షనీయమన్నారు. రజతోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఎఎంసి ఛైర్మన్ అధికారి జయవిజయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, మాజీ ఎఎంసి ఛైర్మన్ నిమ్మకాయల సూరి బాబు, కళాశాల పాలకవర్గ సభ్యులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

మేలైన వంగడాలతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రైతులు మొక్క జొన్న సాగులో మేలైన వంగడాలను వేయడం అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త, ఏరువాక జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.నందకిషోర్ పేర్కొన్నారు. మండలంలోని లంక గ్రామాలైన గేదెల్లంక, కమిని, శేరిలంక తదితర గ్రామాల్లో బుధవారం పెద్దాపురం వ్యవసాయ పరిశోధన కేంద్ర బృందం అభ్యుదయ రైతులకు అధిక దిగుబడి నిచ్చే మేలైన మొక్క జొన్న హైబ్రిడ్ వంగడాల వినియోగం, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.రామభద్రరాజు, ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ ఐ.సుధీర్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్‌ఎ

డ్రైయినేజీ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల

ప్రజాశక్తి - మండపేట

గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. రాయవరం మండలం, మాచవరం గ్రామం దేవుడు కాలనీలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వేగుళ్ల మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యత లోపం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు మత్సా నాగు, మాచవరం గ్రామ టిడిపి అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి, రొంగల సత్యనారాయణ, నల్లమిల్లి వెంకటరెడ్డి, కర్రి వెంకటరెడ్డి, శెట్టి రవి, తీగిరెడ్డి ప్రశాంత్, పంచాయితీ రాజ్ ఎఇ నాగేశ్వరరావు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - నల్లజర్ల, పెద్దాపురం

నల్లజర్ల మండలంలోని పోతవరంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.40,130 నగదు, 11 ద్విచక్ర వాహనాలు, 6 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

పెద్దాపురం మండలం ఆనూరు శివారులో బుధవారం ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.2 వేల నగదు, 4 బైకులు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

6.5 కిలోల వెండి ఆభరణాల చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయభూపాలపట్నంలోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున ఆలయంలో దొంగలు వెండి కిరీటం, వెండి కవచం చోరీ చేశారని పోలీసులు తెలిపారు. 6.5 కిలోల ఈ వెండి ఆభరణాలు చోరీ అయినట్టు ఆలయ చైర్మన్ గుణ్ణం వీరభద్రరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఎస్ఐ వి.మౌనిక సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పామర్రు లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని పామర్రు, యండగండి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చడం వలన పర్యావరణ కాలుష్యంతో పాటు భూమి నిస్సారంగా మారుతుందన్నారు. తద్వారా నేలలోని పోషకాలు నశిస్తాయన్నారు. దీని నివారణకు గడ్డిని బేళ్లుగా చేసి నిల్వ ఉంచుకొని పశుగ్రాసంగా వాడుకోవచ్చన్నారు. అలాగే డికంపోజర్ వాడి కుళ్ళేలా చేసి నేలలో వ్యర్థాలను కలిపి నేల కర్బన శాతాన్ని పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విఎఎ హరిబాబు, శ్రీలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

యనమదలలో ..

రామచంద్రపురం: యనమదల రైతుసేవాకేంద్రంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎడిఎ నాగకుమార్ రైతులతో మాట్లాడుతూ నారుమడి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, సార్వా పంట కోయగా మిగిలిన వరి మోడులను కుళ్ళించుట ద్వారా నేలలో సేంద్రియ కర్బనం పెంపొందించడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. వరి మోడులు తగల పెట్టడం వలన నేలలోని సూక్ష్మ పోషకాలు నాశనం అవుతాయన్నారు. మొక్కలకు అవసరమైన సూక్ష్మ జీవులు చనిపోతాయని నాగకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, వి ఎఎలు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఎస్‌సి నాయకులు

ఎంఎల్‌సి ఇజ్రాయెల్ అనుచిత వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - అంబాజీపేట

పార్టీలకతీతంగా ఈ నెల 11న నిర్వహించే మాదిగల ఆత్మీయ కలయిక వన సమారాధన సందర్భంగా వైసిపి ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ సిఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, జిల్లా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి చుట్టుగుళ్ల కిషోర్, పార్టీ సీనియర్ శ్రేణులు ఖండించారు. కూటమి ఎస్‌సి నాయకులు బుధవారం అంబాజీపేటలో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ చంద్రబాబును విమర్శించే నైతిక విలువ ఇజ్రాయెల్‌కు లేదన్నారు. మాట్లాడే టప్పుడు విధివిధానాలు తెలుసుకోవాలన్నారు. సిఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేకపోతే కూటమి నాయకులు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎంఎల్‌సి ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. **ముమ్మిడివరం:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఎంఎల్ సి ఇజ్రాయేల్ చేసిన వ్యాఖ్యలను ఎంఆర్‌పిఎస్ నాయకులు ఖండించారు.నగర పంచాయతీ పరిధి తిల్లమ్మ చెరువు పేటలో బుధవారం పలువురు టిడిపి నాయకులు పాల్గొని మాట్లాడుతూ వర్గీకరణ చేసిన చంద్రబాబుపై ఇజ్రాయెల్ తక్షణమే ఉపసంహరించుకుని, బహిరంగ క్షమాపణలు చెప్పాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశం లో మాజీ సర్పంచులు చుట్టుగుళ్ల సత్యనారాయ, సత్తాల సంపత్ రావు, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

వీర రాఘవుల నాయుడుకు మాజీఎంపీ పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సన్నవిల్లికి చెందిన సీనియర్ వైసిపి నాయకుడు కొమ్ముల వీర రాఘవుల నాయుడు భార్య సత్యవతి ఇటీవల ఆకస్మికంగా మరణించారు. రాఘవుల నాయుడును, ఆయన కుమారుడు సుబ్రహ్మణ్య బలరామమూర్తిని, కుటుంబసభ్యులను బుధవారం మాజీ ఎంపీ చింతా అనురాధ పరామర్శించారు. సత్యవతి చిత్రపటానికి మాజీ ఎంపీ అనురాధ, వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజకుమారి, వైసిపి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల హనుమంత శ్రీనివాసరావు , వైసిపి నాయకులు మోటూరి సత్యం కాపు ఉన్నారు.

సిమెంట్ రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి- తాళ్లరేవు

సుంకరపాలెం జంక్షన్ నుంచి యానాం ద్రాక్షారామ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజునిధులు మంజూరు చేయించటం అభినందనీయమన్నారు.

పంట చేలకు నిప్పు... కాలుష్యానికి ముప్పు

ప్రజాశక్తి - రామచంద్రపురం

తొలకరి పంట పండించిన రైతులు కోతల అనంతరం మిగిలిపోయిన వ్యర్థాలను పంటచేలలోనే నాశనం చేసేందుకు నిప్పు పెడుతున్నారు. దీంతో వాతావరణం కాలుష్యాన్ని గురవుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. రైతులు పెద్ద ఎత్తున పంట చెలలో వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల ప్రయాణికులకు కళ్ళ మంటలతో పాటు ఆక్సిజన్ లెవెల్స్ తగ్గుతున్నాయి. దీంతో వ్యర్తాలకు నిప్పు పెట్టొద్దని రైతులకు వ్యవసాయ అధికారులు కొన్నేళ్లగా తెలియజేస్తున్నారు. అయినప్పటికీ రైతులు వాటిని పట్టించుకోవడం లేదు. యధావిధిగా వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం మండల వ్యవసాయ అధికారులు పలు సూచనలు రైతులకు అందజేశారు. మిగిలిపోయిన వ్యర్థాలను అంటించడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు నేలపై 8 అంగుళాల వరకు వేడికి నేల కాలి అందులోనే పంటకు అవసరమైన జీవపదార్థం పలు బ్యాక్టీరియలు నశించిపోతాయని తద్వారా పంటచేను మొద్దుబారిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. అదే విధంగా వరి కోత అనంతరం మిగిలిపోయిన మొదళ్లలో నత్రజని, భాస్వరం, పొటాషియం అంటే మొక్కలకు అవసరమయ్యే ఎరువులు ఉంటాయని, రైతులు నిప్పు పెట్టడం వల్ల మొదలుకాలి అవసరమైన పోషకాలు నశిస్తాయని తెలియజేశారు.

వెంకటాయపాలెం వద్ద ఎండు గడ్డికి నిప్పు పెట్టిన రైతు

దీంతోపాటుగా మిగిలిపోయిన ఎట్టగడ్డి క్రమంగా కుళ్ళి పొలానికి పోషకాహారంగా మారుతుందని అయితే ఎండుగంటిని అంటించడం వల్ల అవసరమైన జీవరాశి నశించి పంట పొలాలు పోషకాలను కోల్పోతాయన్నారు. అందుచేత రైతులంతా వాతావరణాన్ని సమతుల్యతను కాపాడాలని, పంట పొలాల్లో పోషకాలు కాపాడుకునేందుకు రైతులంతా వ్యర్థాలను అంటించడం మానుకోవాలని ఎడిఎ, మండల వ్యవసాయ అధికారి మణిదీప్ రైతులకు సూచించారు.

నాగేశ్వరావును సత్కరిస్తున్న టిడిపి నేతలు శ్రీనివాసరెడ్డి, బాబి తదితరులు

వెంకన్న ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని దేవస్థానం బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన సలాది నాగేశ్వరరావును అన్నారు. మండలంలోని పెదపల్లకు చెందిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావును ఇటీవల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బోర్డు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పలువురు ప్రముఖులు అభినందించారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబి, భావన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్ట్‌కు రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు నిత్యాన్నదాన ట్రస్టుకు బుధవారం హైదరాబాదు బోరంపేటకు చెందిన కిలారు సోమశేఖర్, దివ్యతేజ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,11, 111 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్‌రావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అదజేశారు.

పాలక మండలి నియామకంపై ఆరోపణలకు ఖండన

ప్రజాశక్తి - కొత్తపేట

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ నియామకంపై మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి చేసి ఆరోపణలను జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తీవ్రంగా ఖండించారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిందన్నారు. దేవస్థానం ప్రాచుర్యాన్ని గుర్తించి గత ప్రభుత్వమే డిసి పరిధిలోకి దేవాలయాన్ని తీసుకు వచ్చిందన్నారు. దీంతో ధర్మకర్త మండలి సభ్యుల సంఖ్య 17కు చేరుకుందన్నారు. గతంలో 11 మంది సభ్యులు ఉండేవారన్నారు. అందుకు అనుగుణంగా నియోజకవర్గ పరిధిలో నియామకాన్ని గత ప్రభుత్వాలు చేశాయన్నారు. ప్రస్తుతం దేవాలయ పరిధి సభ్యుల సంఖ్య పెరగడంతో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన వారు ఛైర్మన్‌తో సహా పదిమంది కాగా ఇతర జిల్లాలకు సంబంధించి మరో ఏడుగురికి సభ్యులుగా అవకాశ లభించిందన్నారు. పాలకవర్గంలో బలహీన వర్గాలు, షెడ్యూలు కులాలు, మహిళలతో సహా 50 శాతం పైబడి నియమించారన్నారు. ఈ పాలకవర్గానికి సంబంధించి సభ్యుల నియామకంపై జగ్గిరెడ్డి ఆరోపణలు అవాస్తవమన్నారు. సేవా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు, ఇతరులను సభ్యులుగా నియమించారన్నారు. మత్స్యకార వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని జగ్గిరెడ్డి ఆరోపిస్తున్నారని అన్నారు. మత్స్యకార వర్గానికి చెందిన మహిళ పాయకరావుపేట చెందిన గోసాల అప్పలనరస ఉన్నారని అన్నారు. అగ్నికుల క్షత్రియులు గజేంద్రుల విగ్రహాన్ని వాడపల్లి దేవస్థానం సమీపంలోనే ప్రతిష్టించాలని సంఘీయులు కోరగా.. ఎంఎల్ఎ బండారు సత్యానందరావు హామీ ఇచ్చారన్నారు. హామీని నిలబెట్టుకునే దిశగా ఆయన ముందుకెళుతున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో దోపిడీకి పర్యాయపదమే చిర్ల జగ్గిరెడ్డి అని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఏ విధంగా అక్రమాలకు పాలుపడ్డారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా టిడిపి కార్యదర్శి యల్లమిల్లి జగన్‌మోహన్‌రావు, నియోజకవర్గం టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు.కాసా విజయసాగర్ పాల్గొన్నారు.

ఘనంగా కేశవస్వామి పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి పవిత్రోత్సవాలు బుధవారం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, శాంతి హోమాలు, సాయంత్రం పవిత్రములు గ్రామంలో ఊరేగింపు, అనంతరం శ్రీస్వామి వారికి నీరాజన మంత్రపుష్పాలు, తీర్థ ప్రసాద వితరణ జరి గాయి. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్త మండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకట రమణమూర్తి పవిత్రోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు తిలకించేందుకు వేల సంఖ్యలో యాత్రికులు తరలివచ్చారు.

నానో యూరియా రైతులకు లాభదాయకం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

నానో యూరియా వాడడం ద్వారా పంట దిగుబడి బాగా వచ్చి రైతుకు లాభదాయకంగా ఉంటుందని కొత్తపేట ఎడిఎ ఎంవి.రామారావు అన్నారు. బుధవారం మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామంలోని పంట పొలాలలో రైతులకు ఐఎఫ్ఎఫ్‌సిఒ కంపెనీ నానో యూరియా డ్రోన్ ద్వారా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి వెంటనే ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, వ్యవసాయ అధికారి పట్టాభి రామయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ ముదునూరి రామభద్రరాజు, రైతులు పాల్గొన్నారు.

పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ప్రభుత్వ పాఠశాలలో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తికి బుధవారం వినతిపత్రం అందించారు. సఖినేటిపల్లి విచ్చేసిన ఆయనకు సఖినేటిపల్లి, మలికిపురం మండలాల పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లను మర్యాదపూర్వకంగా కలిశారు. అరకొర జీతాలతో 13 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తికి సేవలు అందిస్తున్నామని రెగ్యులర్ స్కేలు వర్తింపజేసి, రెగ్యులర్ గా ఉద్యోగులుగా గుర్తించాలని వారు ఎంఎల్‌సిని కోరారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వ్యవసాయ పర్యవేక్షణలో భాగంగా మట్టి నమూనాల సేకరణ, పరీక్ష విధానాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి పికెవి.లక్ష్మి పంటలు మంచి దిగుబడి రావాలంటే మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించి వాటికి తగువిధంగా విత్తనాలు, సమతుల్య పోషకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆత్మ బిటిఎమ్ నీలి బాబూరావు సేకరించిన మట్టి నమూనాలను మొబైల్ యాప్‌లో ఆన్‌లైన్ చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు.

ప్రేరణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక వడ్డిగూడెం సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహం నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రేరణ తరగ తులను ఆర్‌డిఒ కొత్త మాధవి బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యా భ్యాసం చేస్తూ ఉన్నత చదు వులను చదివి మంచి పేరు ప్రఖ్యాతులు గడించాలన్నా రు. ఇంటర్మీడియట్ చదువు తున్న మీ అందరికీ ఈ సందర్భంగా ఆమె హదయ పూర్వక ప్రేరణ సందేశం ఇచ్చారు. సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి. జ్యోతిలక్ష్మి దేవి, ఉపాధ్యాయులు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొ న్నారు.

పడవ పోటీల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని తాడిపూడి, ఉచ్చిలి గ్రామాల గోదావరి మధ్య డెల్టా ప్రధాన కాలువలో జనవరి నెల 11 12 13 తేదీలలో నిర్వహించనున్న సర్‌ఆర్థర్ కాటన్ గోదావరిట్రోఫీ పేరుతో జాతీయస్థాయిలో పడవల, ఈతల పోటీలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు ను బుధవారం తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు, ఈతల పోటీలు, పడవల పోటీల కోచ్‌లు కెనాయింగ్, కయాకింగ్ స్టేట్ ప్రెసిడెంట్ బి.బలరాం నాయుడు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ డి.ఉదయ్ కుమార్, కెనాయింగ్, కయాకింగ్ స్టేట్ ఫౌండర్ శివారెడ్డి, సబ్ కోచ్ ఎం శ్రీనుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా పడవల పోటీలు, ఈతల పోటీలకు నమోదు చేసుకుంటున్నారని అన్నారు.గత సంవత్సరం కంటే ఎక్కువమంది ఈ పోటీలలో పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను చేస్తున్నమన్నారు. తెలుగు రాష్ట్రాలనే కాకుండా ఇతర రాష్ట్రాన్ని కూడా పర్యాటకులు ఈ కార్యక్రమాలను చూసేందుకు వస్తారన్నారు. వారికి ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోసం పూడి రామకృష్ణంరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-గండేపల్లి

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జెఎన్‌టియుకె ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల రాజీవ్ గాంధీ కళాశాల నిర్వహిస్తున్నారు. మొదటి రోజు పోటీలు వివిధ టీముల మధ్య హోరాహోరీగా సాగాయి. అని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. దక్షిణ భారతదేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి మొత్తం 138 జట్లు ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. తొలిరోజు అలగప్ప యూనివర్సిటీ చెన్నై, కన్నూర్ యూనివర్సిటీ కేరళ, యూనివర్సిటీ, కర్ణాటక క్రైస్ట్ యూనివర్సిటీ తంజావూర్, తదితర యూనివర్సిటీ జట్లు పాల్గొన్నాయి. మొదటి రౌండ్ విజేతలుగా కన్నూర్ యూనివర్సిటీ, మధురై కామరాజు యూనివర్సిటీ తమిళనాడు, జెఎన్‌టియు హైదరాబాద్, వెల్‌టెక్ చెన్నై జట్లు తలపడ్డాయని ఆదిత్య యూనివర్సిటీ వ్యాయామ ఉపాధ్యాయ విభాగాధిపతి డాక్టర్ ఎన్.రవి తెలిపారు.

ఆర్‌డిఒ కార్యాలయం కొనసాగింపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయం, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం యథాతథంగా కొనసాగుతాయని ఈ మేరకు సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారని మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సిఎంతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఉన్న పరిస్థితిని సిఎం దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. సిఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవెన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారన్నారు. నియోజవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సి ఈ సందర్భంగా హామీ ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.

శాంతియుత నిరసన తెలియజేస్తున్న క్రైస్తవులు

గోపాలపురంలో క్రైస్తవుల నిరసన

రోడ్డు పనుల్లో భాగంగా చర్చి పోర్టుకో, మెట్ల తొలగింపుపై ఆగ్రహం

ప్రజాశక్తి - రావులపాలెం

ఆక్రమణల పేరుతో చర్చి పోర్టపో, మెట్లను తొలగించడంపై గోపాలపురంలో క్రైస్తవులు బుధవారం శాంతియుతంగా నిరసన తెలిపారు. బోధకురాలు సాకా నిర్మలకుమారి, సుదర్శనరావు దంపతులు, కొత్తపేట జెఎసి అధ్యక్షుడు ఎన్ డేవిడ్‌రాజు, పారా సంస్థ కో-ఆర్డినేటర్ సాకా రాజారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ గోపాలపురం-పొడగట్లపల్లి రోడ్డు పనుల్లో భాగంగా చర్చి పోర్టుకో, మెట్లు అడ్డు వచ్చాయంటూ తొలగించారన్నారు. మెట్లు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎందుర్కొంటున్నామని స్థానిక పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అనుమతితో తిరిగి మెట్లు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఇప్పుడు సెక్రటరీ, పంచాయతీ బిల్లు కలెక్టర్ నని చెప్పుకుంటున్న రాజు అనే వ్యక్తి వచ్చి పనులను నిలిపేయాలని నోటీసు అతికించారన్నారు. 24 గంటల్లో నిర్మించిన కట్టడాలు తొలగించాలని, లేకుంటే కేసులు నమోదు చేసి కూల్చివేస్తామని బెదిరించారన్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే తమకు అధికార పార్టీ అండదండలున్నాయని ఏం చేసుకుంటారో చేసుకోండి' అంటూ హెచ్చరించి వెళ్లారన్నారు. దీనిపై కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశామన్నారు. కొందరు మతోన్మాదులు గ్రామంలో భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించుకోకుండా దురాగతాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రోడ్డుకు సంబంధించి పూర్తి స్థాయిలో ఆక్రమణల తొలగించ కుండా ఒక్క చర్చిని తొలగించేందుకే కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం అధికారుల వైఖరి మార్చుకోవాలన్నారు. లేకుంటే వేలాది మంది క్రైస్తవులతో ఉద్యమించాల్సి వస్తుందని డేవిడ్ రాజు, రాజారావు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జెఎసి నాయకులు ప్రకాష్, సభ్యులు, సంఘస్తులు పాల్గొన్నారు.

పిఎస్‌లో డిఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - అల్లవరం

అల్లవరం పోలీస్ స్టేషన్ రికార్డులను వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపే వారు హెల్మెట్ ఉపయోగించేలా అవగాహన కల్పించాలన్నారు.ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాసింజర్లను ఎక్కించకుండా, వాహన ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి వాటిపై ఉక్కుపదం మోపాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్ఐ డి.సంపత్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దీవెన వైద్యసేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - అయినవిల్లి

దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని అయినవిల్లి గ్రామ సర్పంచ్ కాకర శ్రీనివాస్ (బాబ్జి) పేర్కొనారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీవెన ఫౌండేషన్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. సంస్థ సభ్యులు ను కొనియాడారు. శిబిరంలో సుమారు 70 మంది ప్రజలకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అవసరమైన వారికి కళ్ళ జోళ్లు పంపిణీ చేశారు. వైద్య సేవలు అందించిన వారికి ఫౌండేషన్ చైర్మన్ జి శ్రీనివాస్ సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ బి.శరత్, పి.ప్రసాద్, పి.రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎంపిపి ఎన్నిక

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల పరిషత్ అధ్యక్ష పదవికి గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ హెచ్.భానోజీ రావు తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ అమరావతి నోటిఫికేషన్ ప్రకారం ప్రిసైడింగ్ అధికారిణి, డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2025 అక్టోబర్ 13న ఎంపిపి మేడిశెట్టి సత్యవతి తన పదవికి రాజీనామా చేయడంతో పదవి ఖాళీ అయిందన్నారు. ఈ పదవికి ఎన్నిక జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎలక్షన్‌కు సంబంధించి ఎంపిటిసి లందరికీ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఈ ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు.

పలు అంశాలపై మహిళా సంఘాలకు శిక్షణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

డ్వాక్రా సంఘాల మహిళలు రాబోయే ఐదేళ్లలో తమ కుటుంబాలు ఏ విధంగా అభివద్ధి చెందాలి అభివద్ధి చెందడానికి కావలసిన వనరులు సమకూర్చుకోవడం తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్టు వెలుగు ఎపిఎం అయితాబత్తుల సురేంద్ర బాబు తెలిపారు. ఉప్పలగుప్తం మహిళాశక్తి భవన్‌లో బుధవారం రెండో రోజు డ్వాక్రా మహిళలకు విఒఎలకు వ్యక్తిగత కల, కుటుంబ కల సామాజిక కల అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు.వీటిపై డ్వాక్రా మహిళలకు నాలుగు రోజులు పాటు శిక్షణ ఇవ్వనున్నారు.

35 ఆరోగ్య కేంద్రాలు, రెండు ఆరోగ్య యూనిట్ల మంజూరు

ప్రజాశక్తి - కొత్తపేట

రాష్ట్రంలో వైద్య సేవలు మెరుగుపరిచే కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గానికి 35 ఆరోగ్య కేంద్రాలు, 2 ఆరోగ్య యూనిట్లు మంజూరు అయ్యాయి. ఈ మేరకు వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ బుధవారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు లేఖ రాశారు. కొత్తపేట నియోజకవర్గంలో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువలో ఉండేలా పలు ఆసుపత్రుల భవన నిర్మాణాలు జరుపుతున్నట్టు ఆయన ఈ లేఖలో పేర్కొన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో రూ.13.71 కోట్లతో 35 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి నిర్మాణాలు జరుపుతున్నట్టు, ఇందులో 35 విలేజ్ హెల్త్ క్లినిక్స్ 2 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఉన్నాయని తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తికాగానే స్థానిక ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఎంఎల్ఎ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌కు ఎంఎల్ఎ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో

O.S.No.289/2008

Between:

వాది : వావిలాల విజయలక్ష్మి

Vs

ప్రతివాది: వావిలాల లక్ష్మీకాంతం వగైరా

4వ ప్రతివాది : బేత ఇందిరదేవి,
W/o.కృష్ణ, గుడ్డిగూడెం,
గోపాలపురం మండలం, తూ.గో.జిల్లా.

పై నంబరు దావాలో అనేక పర్యాయములు 4వ ప్రతివాదికి శ్రీకోర్టు వారి ద్వారా సమన్లు పంపించినప్పటికీ అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై 4వ ప్రతివాది ది.22-12-2025 సం॥ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. అట్లు కాని ఎడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

కూనపరాజు గోపాలకృష్ణంరాజు
ప్రాంతం:భీమవరం వాది తరపు అడ్వకేట్
తేది.10-12-25 శ్రీరామపురం, భీమవరం.

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది

మామిడి రాజ్యలక్ష్మి భర్త వీరేశలింగం డోర్‌నెం. 6-3-5/1/3, TRISTAR HOMES 1st Floor కన్నాపురం ఖమ్మం జిల్లాలో నివసిస్తున్న నేను తెలియజేయునది. నాయొక్క 03-12-2025 దస్తావేజు నెం.11658/2025 SRO రాజమండ్రికు సంబందించిన ఒరిజినల్ లింక్ దస్తావేజు అయిన ది.16-12-1989 దస్తావేజు నెం.8996/1989 SRO రాజమండ్రి నెంబరు గల దస్తావేజు ది.04-12-2025 వ తేదిన శ్యామలా సెంటర్ ఏరియాలో కలర్ జిరాక్స్ తీసుకోవడానికి వెళ్ళుతుండగా పడిపోయినది.రాజమండ్రి 2టౌన్ పోలీస్‌స్టేషన్ పరిదిలోకి వస్తుంది. ఎవరికైన లింక్ దస్తావేజు దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

మామిడి రాజ్యలక్ష్మి
సెల్.9848244274

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE ASST SESSIONS AND SENIOR CIVIL JUDGE: Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM

IP No.18 of 2025

Between:
Shriram Finance Limited, Amalapuram Branch, rep by its GPA holder **S.Subrahmanyeswara Rao, Amalapuram** ...Petitioner

Vs

Tirugulla Bhima Shankar and others ...Respondents

Respondents 1: Tirugulla Bhima Shankar, S/o. Satyam, D.No.6-135, Gowtham Nagar, Peruru, Amalapuram (M) -533218
Respondents 2: Muttabattula Suryanarayana, S/o.Bhethala Swamy, D.No.7-64, Ambedkar Nagar, Ramalayam Street, Peruru, Amalapuram (M) -533218
Respondents 3: Tirugulla Manga Devi, W/o. Bhima Shankar, D.No.6-135, Gowtham Nagar, Peruru, Amalapuram (M) -533218

The above named Petitioner company has instituted the above Insolvency Petition against you, and the same stands posted to **17-12-2025** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram,
Amalapuram Advocate, Amalapuram
Dt.09-12-2025 Cell: 98492 93793

లింక్ దస్తావేజు పోయినది

నా క్లయింటు **కుడిపూడి బాబు ముత్యం అనే చిన్ని,** S/o. విశ్వనాథ్, డో.నెం. 73-4-2/1, నారాయణపురం, రాజమండ్రి కాపురస్తులు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యొక్క దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన క్రయ **దస్తావేజు నెం. 6931/2010, తేది.20-8-2010, SRO, రాజానగరం** నెంబరు గల ఒరిజినల్ లింకు దస్తావేజు **ది. 02-12-2020వ తేదీన** నారాయణపురం నుండి ప్రకాష్‌నగర్ ప్రయాణించుచుండగా మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. సంబంధిత పోలీసు వారికి కూడా నా క్లయింటు కంప్లెయింట్ ఇవ్వగా Not Traced అని సర్టిఫికెట్ **ది. 24-12-2020న** ఇచ్చియున్నారు. అయినప్పటికి పై నెంబరు గల ఒరిజినల్ లింకు దస్తావేజు అనగా 6931/2010 ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోగా తెలియపరచగలరు.

ఎన్.రవిశంకర్, అడ్వకేట్
డో.నెం.79-16-05, పోస్టల్ కాలనీ
వివేకానంద నగర్, రాజమండ్రి
సెల్: 9440324108

దస్తావేజు పడి పోయినది

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం వివి మెరక గ్రామం ప్రగతి నగర్ కు చెందిన బత్తుల లక్ష్మణరావు S/o.వెంకట స్వామి కు చెందిన ప్రోపర్టీ దస్తావేజు పడిపోయినది. దస్తావేజు నెంబర్ 631/1-2003. ది.05-12-2025 తేదీన మలికిపురం సెంటర్లో ప్రోపార్టీ దస్తావేజు జిరాక్స్ తీయించుకొని వివి మెరక గ్రామం ప్రగతి నగర్‌లోని ఇంటికి తిరిగి వెళ్ళు తుండగా మార్గం మధ్యలో పడిపోయింది. దస్తావేజు దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

బత్తుల లక్ష్మణరావు
S/o.వెంకట స్వామి
డోర్‌నెం.3-7, వివిమెరక గ్రామం
ప్రగతి నగర్, సఖినేటిపల్లి మండలం

పాస్‌పోర్టు పడిపోయినది

డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం, పేరవరం గ్రామానికి చెందిన రంకిరెడ్డి మౌనిక, భర్త ఇమ్మానియేలు అను నేను ది.06-12-2025 సం॥రం॥ తేదీన నా పాస్‌పోర్టునెం.**U1856034**ను తీసుకుని పాస్‌పోర్టు రెన్యూవల్ నిమిత్తం పేరవరం సెంటరుకు వచ్చేసరికి నా పాస్‌పోర్టు ఒరిజినల్ గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు

రంకిరెడ్డి మౌనిక
భర్త ఇమ్మానియేలు
పేరవరం గ్రామం, ఆత్రేయపురం మండలం
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్. 8297721300

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

I.P.No.9/2023

Between:-
మున్నింగి సత్య సంతోష్ కుమార్ **...పిటిషనర్**
మరియు
నిల్లా నాగేశ్వరరావు వగైరా **...రెస్పాండెంట్సు**

R16. అక్కల తాతబ్బాయి నాయుడు తండ్రి వెంకటేశ్వరరావు, డోర్‌నెం.1-11, మెయిన్‌రోడ్డు, నంగవరం, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్
R 21. నుదురుపాటి శ్రీనివాస్ తండ్రి Not-known, ప్లాట్ నెం.97, విపాశన వద్ద, పోలీస్ కాలనీ, కుసుమనగర్, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.
R49. దివేదుల సతీష్ తండ్రి చంద్రశేఖర్ C/o. డి.చంద్రశేఖర్, డోర్‌నెం. 5-122, కంసాలివారి వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా.
R50. గొలకోట ఫణీంద్రకుమార్ తండ్రి సర్వేశ్వరరావు, డోర్‌నెం.9-152-1, ఈనాడు టెంట్ హౌస్ వద్ద,ఇంద్రపాలెం, కాకినాడ, కాకినాడ జిల్లా.

యిందలి పిటిషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని వగైరా పరిహారములు కోరుతూ ఐ.పి. మీ వగైరాలపై దాఖలు చేయగా సదరు పిటిషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు ఐ.పి. మీ హాజరు కోరుతూ **ది.19-12-2025** నాటికి వేసినారు. కావున ఆరోజు ఉదయం**10.30ని॥లకు** లగాయితు మీరు స్వయముగాగాని, వకీలు ద్వారా గాని హాజరయి, మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల ఐ.పి. మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా శ్రీ కోర్టువారి ఉత్తర్వుల రీత్యా తెలియజేయడమైనది.

N.S.N.Murthy
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాది
ది.8-12-2025 సెల్.9441767978